


రాయలసీమను సస్యశామలంగా చేసేందుకు
నా చివరి శ్వాస వరకూ పోరాడతాను.
- కల్లూరి సుబ్బారావు


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com


## పాఠకులకు విజ్ఞప్తి :

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 సంచిక : 41 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 09-05-2021 ) పేజీలు : 4

/ janaswaramNEWS / 9642067900


# కరోనా నుంచి కోలుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోలుకున్నారు. కరోనా బారినపడిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వైద్య సేవలు అందించిన డాక్టర్లు మూడు రోజుల కిందట ఆర్.టి.పి.సి.ఆర్. పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో నెగెటివ్ వచ్చింది. కరోనా అనంతరం వచ్చే నిస్త్రాణం వంటివి మాత్రం ఉన్నాయని... ఆరోగ్యపరంగా శ్రీ పవన్ కల్యాణ్ గారికి ఇబ్బందులు లేవని ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యులు తెలియచేశారు. తన ఆరోగ్యక్షేమాల కోసం ఆకాంక్షించినవారికి, పూజలు, ప్రార్ధనలు చేసిన జనసైనికులు, నాయకులు, అభిమానులకు శ్రీ పవన్ కల్యాణ్ గారు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కోవిడ్ ప్రభావం తీవ్రస్థాయిలో ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, వైద్య నిపుణులు అందిస్తున్న సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్మా దానం

## యువత ముందుకు వచ్చి ప్లాస్మా దానం చేయాలని కోరిన జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : కరోనా బారిన పడి కోలుకున్న ప్రతిఒక్కరూ ప్లాస్మా దానం చేసేందుకు ముందుకు రావాలని గూడూరు నియోజకవర్గచిరంజీవి యువత మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తీగల చంద్రశేఖర్ గారు కోరారు. తిరుపతిలో కరోనాతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ప్లాస్మా అవసరం కావడంతో అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామినాయుడు పిలుపుమేరకు SVS చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ లో గూడూరు మెగా అభిమాని, జనసైనికుడు శుక్రవారం ప్లాస్మా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా నేపథ్యంలోఅవకాశం ఉన్న ప్రతి ఒక్కరురక్తదానం చేసి తలసిమియా బాధితులు, క్షతగాత్రులను ఆదుకోవాలని కోరారు. కరోనా వచ్చి తగ్గిన వారు నెల రోజుల తర్వాత ఇచ్చే ప్లాస్మా వల్ల కరోనా బారిన పడ్డ వారి ప్రాణాలను కాపడవచ్చని, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు పగడాల మురళి, వైద్యులు LR నాయుడు, జనసైనికులు, మెగా అభిమానులు కోటి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా విపత్కర సమయంలో ప్రజల ఆర్తనాదాలు వినిపించలేదా : జనసేన నాయకులు కృష్ణయ్య



తిరుపతి ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ లోని కరోనా బాధితులు చాలా కష్టాలు అనుభవిస్తున్న మధ్యతరగతి ఆర్తనాదాలు రాష్ట్ర ముఖ్యమంత్రికి వినిపించలేదా అని తిరుపతి జనసేన నాయకులు సి. కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రాష్ట్రాల కంటే కరోనా కేసులు మన రాష్ట్రంలో ఎక్కువ కేసులు రిపోర్ట్ అవుతుంటే ఇక్కడ ప్రజలకూ బెడ్ లు గాని, మందులు గానీ,ఇంజెక్షన్స్ గానీ దొరకగా నానా యాతన పడి రోడ్లపైన, ఆస్పత్రుల ముందర పడి అనాధలుగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు రోమన్ దేశము తగలబడుతుంటే రోమను చక్రవర్తి ఫిడేలు వస్తున్నట్టు, మీరు ఇప్పుడు ఈ బాధలన్నీ మీకు పట్టనట్టు, మీరు మంత్రివర్గ సమావేశం పరచి ఆకలి లేని వారికి అన్నం పెట్టినట్లు (మిగతా 3 లో)

# ఆక్సిజన్ సిలెండర్లు పంపిణీ

## సఖినేటిపల్లి మండలంలో కరోనా రోగులకు ఉచితంగా ఆక్సిజన్ సిలెండర్లను అందించిన జనసేన నాయకులు



రాజోలు (జనస్వరం) : సఖినేటిపల్లి సినిమా హాల్ సెంటర్లో చిరుపవన్ సేవాసమితి, జనసేన నాయకుల ఆద్వర్యంలో 5 ఆక్సీజన్ సిలెండర్ లు కొని సఖీనేటిపల్లి ప్రాంత ప్రజలకు ఉచితంగా అందించాలని నిర్ణయించుకున్నారు. పరిసర ప్రాంత ప్రజలు కోవిడ్ వైరస్తో బాధపడుతూ ఇంటి దగ్గరే ఉండి వైద్యం చేయించుకుంటూ ఆక్సిజన్ అందక ఇబ్బంది పడుతున్నవారు ఈ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. అత్యవసరం గలవారికి అందుబాటులో ఉండేవిదంగా ఏర్పాటు చేసి సఖీనేటిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ చేతులమీదుగా ప్రారంభించిన జనసేన నాయకులు. ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ గారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో కరోనా బాధితులకు సరైన ఆక్సిజన్ అందక చాలామంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమయంలో జనసేన నాయకులు ఈ కార్యక్రమాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు తాలూకా చిరుపవన్ సేవాసమితి అధ్యక్షులు, జనసేన నాయకులు గుండాబత్తుల తాతాజీ, జనసేన నాయకులు తాడీ మోహన్ కుమార్, జిల్లా చిరంజీవియువత సంయుక్త కార్యదర్శి నామన నాగభూషణం, జనసేన నాయకులు ఉండపల్లి అంజీ, మండేల బాబీనాయుడు, పాటబళ్ళ సూరిబాబు, కూనా నాగేశ్వరావు, తూతిక ఆది,నామన సూర్యనారాయణ, చల్లా రవి, గణి, సాయి, బన్ను జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక పాలసీ విధానంపై వైసీపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు : జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు




రాజంపేట ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా .. ఇంకా ఇసుక పాలసీ పైన ప్రభుత్వం పూర్తి అవగాహనతో లేకపోవడం దురదృష్టకరమని రైల్వేకోడూరు జనసేన పార్టీ స్థానిక నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు ఆక్షేపించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు ట్రాక్టర్ లలో, పట్టణాలకు లారీలలో ఇసుక సరఫరా కొన్నిసార్లు ఇబ్బందికరంగా జరుగుతుందన్నారు. ప్రకృతి పరంగా సహజసిద్ధంగా లభ్యమైన ఇసుక కొన్నిసార్లు అక్రమ రవాణా జరుగుతుందని సరఫరా సరైన పద్ధతి లేని కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. దాదాపు 18 టన్నులు ట్రాలీ ఇసుక, గృహ నిర్మాణ దారునికి చేరేసరికి 13500 రూపాయలు ఖర్చు అవుతుందని అదే ఒక ట్రాక్టర్ ఇసుక నాలుగు టన్నుల ధర 4000 రూపాయలు పలుకుతుందని మరియు పై ఖర్చులు రూ. 200 లేదా రూ. 300 అవుతున్నదని ఇసుక వాడకందారులు వాపోతున్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇసుక పాలసీ పైసరైన కార్యాచరణ నిర్వహించకపోవడం ప్రజలను, గృహ నిర్మాణ కార్మికులను తీవ్ర సమస్యలకు గురిచేస్తున్నది అన్నారు. లారీలలో వచ్చిన ఇసుక సరిగా లేకుంటే తిరిగి వాపస్ పంపితే ఆ డబ్బులు తిరిగి తీసుకోవడం భయంకరమైన ఇబ్బందులు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థకు మొదట కేటాయించినా, ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఇంకా ఇసుక పాలసీ ఉందని అన్నారు. తీసుకుపోయిన ఇసుక బాగా లేనప్పుడు వెనక్కి పంపితే దాని గురించి వివరించేందుకు సరైన హెల్ప్ లైన్ నంబర్స్ లేవని అన్నారు. ఉన్న సరిగా పని చేయవని ఒక్కోసారి డబ్బులు కట్ అయిన తర్వాత వెబ్సైట్ సరిగా పనిచేయదని ఇసుక కావలసినవారు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం దీనిపైన సమగ్ర విచారణ జరిపి ఇసుక ధర, సరఫరా పద్ధతిని పునరుద్ధరించాలని సహజ సంపదను దోపిడీకి గురికాకుండా కాపాడాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి జనసేన నాయకులు దినకర్ బాబు గారు విన్నవించారు.

# 'స్త్రీ' శక్తి



## సంపాదకీయం

మన భారతదేశంలో స్త్రీలు శక్తి స్వరూపిణులుగా భావిస్తారు. దేశాభివృద్ధికి స్త్రీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నిలబడుతున్నారు. మనదేశంలో ముఖ్యంగా స్త్రీలు సాధిస్తున్న విజయాలు కోకొల్లలు. యువతను సక్రమ మార్గంలో నడిపించాలన్నా, విద్యాబుద్ధులు నేర్పాలన్నా స్త్రీ పాత్ర ప్రధానమైనది. నేటి సమాజంలో ప్రతి రంగంలో స్త్రీలు ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారు. చదువుల్లో ఉత్తీర్ణత స్త్రీలదే పై చేయి. విధి నిర్వహణలో ఎంతో ధైర్య సాహసాలు చూపుతున్నారు. అంగన్వాడీ నుంచి అంతరిక్షం వరకూ అన్నీచోట్ల ఎంతో సహనంతో పనిలో నాణ్యత, చాకచక్యం కనబరుస్తున్నారు. దేశవిదేశాల్లో ఉన్నత చదువులు చదివి, అక్కడ ఉద్యోగాలు చేస్తూ, కొందరు వారి చదువును మనదేశానికే ఉపయోగిస్తూ స్వదేశంలో స్థిరపడ్డారు. అన్నింటిలో ముందుకు పోతున్న స్త్రీలు, సమాజంలో పెరిగే చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. మత్తు పదార్థాలకు, స్వార్థపూరిత వ్యామోహాలకు ఆకర్షితులు అవుతున్నారు. స్వేచ్ఛ కోసం కొందరు జీవనం సాగిస్తుంటే, స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. స్త్రీలు తమ శక్తిని తెలుసుకుని, తమ శక్తితో దేశాన్ని, కుటుంబాన్ని, సంస్థలను ఉత్తమ స్థాయిలో నిలబెట్టవచ్చు. ఆడది అబల కాదు సబల అని నిరుపుస్తూనే వుండాలి.

**ఇంటిలో స్త్రీ పాత్ర :** స్త్రీ ఇంటిలో ఆదిపరాశక్తి లాగా అందరికీ అన్నీ విధాలుగా సహాయపడాలి. అందరికీ భాధ్యతలు నేర్పించాలి. క్రమశిక్షణ, సంప్రదాయం, సంస్కారం నేర్పాలి. ఇంటిలో వున్న ఆడవాళ్ళు వంటిల్లు మాత్రమే ప్రపంచం కాదు, ఇంటి పనులు చెయ్యటం మాత్రమే బాధ్యత కాదు. ఇంటిలో వాళ్ళకి బాధ్యతగా వుండటం కూడా నేర్పాలి. స్త్రీలు ఇంటిలో వారి ఆరోగ్యం చూసుకోవడం కాదు, తమ ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలి.

**ఇల్లాలే ఇంటికి దీపం.**
**ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు.**

ఖాళీ సమయాల్లో చేతి వృత్తులు, కుట్టులు, నేర్చుకుంటే, ఉపాధి కోసం కాకపోయినా, ఆపద వస్తే అవే ఆధారం అవుతాయి. చదువుకున్న గృహిణులు పుస్తకాలు చదువుతూ వుండాలి. మంచి విషయాలు, జ్ఞానాన్ని ఇచ్చే వీడియోలు చూస్తూ, వాటిల్లోని విషయాలను కుటుంబంతో పంచుకుంటూ, వాళ్ళు చెప్పే విషయాలు తెలుసుకుంటూ, ప్రపంచాన్ని ఇంటిలోనే తెలుసుకునే వాతావరణాన్ని సృష్టించుకోవాలి. ఇంటి ఇల్లాలు, దేశానికి రైతు ఎంతో ముఖ్యమైన పాత్రలు. దేశానికి రైతు రాజు అయితే, ఇంటికి ఇల్లాలే రైతు. ఇంటిలో వుండే గృహిణులు ధాన్యం పడించిన రైతు లాంటివారు. ధాన్యం లేనిదే రోజు గడవదు. ఇంటిలో స్త్రీ భాధ్యతగా వుంటే, ఆ ఇల్లు ధాన్యాగారమే.

**ఉద్యోగం/వ్యాపారం చేసే గృహిణి / స్త్రీ పాత్ర :** ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీలు అపరకాళీలుగా, ధైర్యంతో, సాహసంతో, సహనంతో, ఏ పరిస్థితులైనా ఎదుర్కొనే శక్తిని గుండెల్లో నింపుకుని, సమాజం ముందు దృఢంగా నిలబడాలి. గృహిణులు ధాన్యం పండించే రైతు లాంటివారు. బయట ఉద్యోగం, వ్యాపారం చేసే ఇల్లాలు నిత్యావసరపు వస్తువులు, కూరగాయలు పండించే రైతు వంటివారు. ధాన్యం ఎంత అవసరమో, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అంతే అవసరం. ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీల పాత్ర కూడా సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అందరూ ముఖ్యమే. అందరి పాత్ర ముఖ్యమైనవే. అటువంటి బాధ్యత వున్నవారు, ఆత్మస్థైర్యంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యానికి మించిన ఆర్థిక సంపద లేదు. ఆర్థికంగా నిలబడాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. మనోధైర్యానికి ఖచ్చితంగా ధ్యానం, యోగా, వ్యాయామంలో ఒకటైన మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఉద్యోగానికి సంబంధించి, వ్యాపారానికి సంబంధించి జ్ఞానాన్ని, మెళుకువలు నేర్చుకోవాలి. ఉద్యోగంలో, వ్యాపారంలో నైపుణ్యత, క్రమ శిక్షణతో మెలగాలి. ఎక్కడ వున్నా మర్యాద అందుకునేలాగా స్త్రీలు వ్యవహరించాలి. వృత్తిలో ఎందులోనూ తక్కువ కాదు అన్నట్టు నిరూపించుకోవాలి. విలువలతో కూడిన నడవడిక సంస్థకు, కుటుంబానికి, దేశానికి గౌరవం తెస్తాయి. చదువుకునే అమ్మాయిలు, అర్ధిక స్వాతంత్రం వచ్చి, కొన్ని దుష్ప్రభావాలకు, వ్యసనాలకు, లోనవుతున్నారు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. చదువుకునే అమ్మాయిలు ఇంటిలో అందరితో కలిసి ప్రేమ ఆప్యాయతతో మెలగాలి.క్రమశిక్షణ, సంస్కారాలతో చదివిన చదువు రేపు నలుగురిలో ఉన్నతంగా నిలబెడుతుంది. ఇంటిలో బాధ్యతగా వుండటం, చదువులో చక్కని ప్రతిభ కనబరచడం బంధువులు సన్నిహితులతో కలివిడిగా మెలగడం చెయ్యాలి. ఆర్థిక స్థోమత కలిగిన స్త్రీలు, అమ్మాయిలు తమ బాధ్యతగా కొందరి చదవులకు సహాయం చేస్తే, ఇంకొందరిని అర్థికంగా నిలబెట్టినవారు అవుతారు. పెళ్లికాని యువతులు తమ అందాలను హరించే మోసపూరిత అబ్బాయిలు వలలో పడకుండా, మిమ్మల్ని మీరు దృఢంగా, పవిత్రంగా వుంచుకోవాలని గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. స్వేచ్ఛ ఇద్దరికీ సమానమే అయినా, దానికి ఫలితం మాత్రం అనుభవించాల్సింది స్త్రీలే కాబట్టి, స్వీయ నియంత్రణ ఎప్పటికీ స్త్రీలకు కావాలి. అదే రక్షణ.

**సామాజిక మాధ్యమంలో స్త్రీ పాత్ర :**

నేటి పరుగులు తీస్తున్న ప్రపంచంలో సామాజిక మాధ్యమాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. అందులో చిన్నా, పెద్దా, తేడాలేదు. ఆడ, మగ బేధము లేదు. అందరూ వాడుతున్నారు. భారతదేశంలో స్త్రీలు అంటే పూజనీయులు. కానీ, నేటి మాధ్యమాలలో స్త్రీలను వారు వ్యాఖ్యానించే పదజాలంచూస్తేచాలా భాధకారంగా, అనైతికంగా వుంటున్నాయి. ఒకరు అసభ్య పదజాలం ఉపయోగిస్తే, నివారించటం రావాలి. స్త్రీలకు ఇక్కడ ఖచ్చితంగా సహనం, సభ్యత, సంస్కారం కాస్త ఎక్కువే వుండాలి. మృగాళ్ళను ఎదిరించాలంటే... ఒక విషయాన్ని అభిప్రాయాన్ని ఎవరైనా వ్యక్తపరచవచ్చు, కానీ, దానిని వాడే పదజాలమే మన వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది. " **వాగ్భుషణం భూషణం** "

సామాజిక మాధ్యమా ల్లోమంచి విషయాలను తెలుసుకోవడం. మంచి విషయాలను పంచడం. మాధ్యమాలను మంచి పద్ధతిలో ఉపయోగించుకోవడం, అందరికీ ఉపయోగపడే సమాచారం పంచడం, మంచి జ్ఞానం పంచుకుంటూ, ఇలాంటి మాధ్యమాలను ఎంతో సక్రమంగా ఉపయోగించవచ్చు. మనం ఎక్కడ వున్నాం అనేది కాదు. ఏం చేస్తున్నామో అదే మనం అని ఖచ్చితంగా తెలుసుకోవాలి.

**స్త్రీగా పుట్టినందుకు సంతోషించు, ఒకరితో సంస్కారముగా ప్రవర్తిస్తున్నందుకు గర్వించు.**

**స్త్రీ అమ్మ పాత్రలో :** అమ్మ కుటుంబంలో అత్యుత్తమ పాత్ర. అందరినీ ఒక బంధంగా కలిపి వుంచుతుంది.పిల్లలు అందరికన్నా ఎక్కువ దగ్గరగా, తనదిగా అనుకునే మనిషి ముందు అమ్మ తరువాతే మిగిలినవారు.అలాంటి బంధాన్ని, చిన్నప్పటి నుంచి అమ్మగా పిల్లలను పెంచే విధానమే, పిల్లలు పెరిగి ఒక వ్యక్తిత్వాన్ని అలవరుచుకుంటారు. పిల్లలు పెంపకంలో అమ్మ పాత్ర స్త్రీ జీవితంలో అత్యుత్తమైనది, అమూల్యమైనది. ఆడపిల్లల పెంపకంలో బయట ప్రపంచాన్ని ఎలా ఎదుర్కోవాలి. ధైర్యంగా, ఆత్మాభిమానంతో, సఖ్యతగా వుండటం నేర్పాలి. మగపిల్లలకు ఇంటిలో, బయట స్త్రీలతో ఎలా ప్రవర్తించాలి, ఎంత మర్యాదగా వ్యవహరించాలి, స్త్రీని వేరే దృష్టితో చూడకూడదు అనే ఆలోచనలు నింపాలి. ఒక పిల్ల, ఇద్దరు, ముగ్గురు, ఎంతమంది పిల్లలని పెంచినా, వారు వంశాన్ని నిలబడటానికి, మన కుటుంబంతో సఖ్యత వుండటం మాత్రమే కాదు. సమాజంలో పౌరులుగా, సమాజ అభివృద్ధిలో భాగంగా వుండాలి అనే ఆలోచనలతో పెంచాలి. రేపటి పౌరుల్లాగా పెంచాలి. స్త్రీ అయినా అమ్మ కుటుంబంలో ఒక పవర్ గ్రిడ్ లాగా వుండాలి. అందరిలో ఉత్సాహాన్ని, వెలుగులను పెంచే విధంగా వుండాలి.

**" నువ్వు ఒకరిని పుట్టించ గలవు. ఒకరిని తీర్చిదిద్దగలవు. నీలో శక్తిని ఎందరికైనా, పంచగలవు. అందరికీ నీవే దిక్సూచీ, మార్గదర్శిగా నిలబడగలవు. "**

**స్త్రీ సమాజంలో పోషించాల్సిన పాత్ర:** స్త్రీకి స్వతహాగా సహన, కరుణ, దయ, ప్రేమ, మెండుగా వుంటాయి. కానీ, నేటి సమాజంలో కొంతశాతం అసహనం, చంచలత్వం, కుటిలబుద్ధి స్త్రీ మనసులో వ్యాపిస్తున్నాయి. వాటిని నివారించుకోవడానికి, నిర్మూలించుకోవటానికి మనసును అధీనంలో వుంచుకోవటానికి స్త్రీలు అహంకారంతో కాకుండా, ఆలోచించి తీసుకోవాలి. అర్ధికంగా బలంగా వున్నప్పుడే ఆలోచనలు పలువిధాలుగా పోతుంది. అలా మనసు పక్కదారి పట్టకుండా, కొందరికి అర్థికంగా ఆదుకోవటం, మంచి విషయాలు, జ్ఞానాన్ని పెంచుకుని, నలుగురికి పంచటం, నలుగురితో మెలగడం, చుట్టూ వున్నవారితో సఖ్యతగా, వారి బాగోగులు చూడటం అలాంటివి చెయ్యాలి.

**చట్టసభల్లో స్త్రీ పాత్ర:** స్త్రీలు చట్టసభల్లో ఎంత ఎక్కువ శాతం వుంటే, అంత ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. స్త్రీ తన సహజమైన గుణాలు ప్రేమ, వాత్సల్యం, నిస్వార్ధం, సహనం, కార్యనిర్వహణ, చిత్తశుద్ధి, క్రమశిక్షణను వదిలి పెట్టకుండా వుండాలి. స్త్రీల వల్ల రాజ్యాలు కూలిపోయాయి. స్త్రీలు రాజ్యాలు ఏలారు. స్త్రీలకు వున్న గొప్ప శక్తి, వారు అనుకున్నది జరిగేలాగా చేస్తారు.అటువంటి గొప్ప శక్తివంతులు దేశాభివృద్ధి జరగాలని పదవి కాంక్ష లేకుండా, సేవాభావంతో, బాధ్యతలను నిర్వర్తిస్తే, దేశం బాగుపడటం ఖాయం. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారు. స్త్రీ శక్తి, ఒక మహోన్నతమైన శక్తి. సమాజాన్ని, యువతను మేలుకొలిపే శక్తి స్త్రీలో వుంది.

**స్త్రీగా నీ పాత్ర విలువ తెలుసుకో:** స్త్రీ గా తక్కువని ఎవరు అన్నా, ఒప్పుకోకు. నిన్ను నువ్వు తక్కువ అనుకోకు. ఒకరికి నువ్వు బానిస కాదు. ఒకరిని బానిసగా చూడకు. అమ్మతనాన్ని నింపుకుని, ఆదర్శంగా అందరి ముందూ నిలబడాలి. ఒకటి గుర్తుపెట్టుకో పరిస్థితులు నిన్ను కట్టి పడెయ్యవు, నువ్వే పరిస్థితులకు కట్టుబడిపోతున్నావు. కలలు కనే స్వేచ్ఛ నీకు వుంది. వాటిని తీర్చుకోవాల్సిన బాధ్యత నీదే. కష్టాన్ని ఇష్టంగా చేసుకోవాలి. కలలను సాకారం చేసుకోవాలి. స్త్రీ శక్తి అనంత విశ్వంలో నిండిపోయిన శక్తితో సమానం.

**నారీ శిరోమణులరా ! మేలుకోండి.!**

మీలోని అనంతశక్తిని దేశాభివృద్ధికి ధారపోయ్యండి. మీ ఆదర్శాలను, ఆశయాలను, నెరవేర్చుకోండి. దశ దిశల స్త్రీ శక్తిని వ్యాప్తి చెయ్యండి.

**మీ ఆయుధం, మీ శక్తి.......స్వస్తి.!**

#Written BY
రాధికా బడేటి
ట్విట్టర్ ఐడి : @BTelugammayi

## కరోనా విపత్కర సమయంలో ప్రజల ఆర్తనాదాలు వినిపించలేదా ???

( మొదటి పేజీ తరువాయి )

ఎవరి కానీ ఇప్పుడు మాకు జీతాలు పెంచండి అని అడగడం లేదు. మీరు అది గమనించకుండా మీ ఓట్ల రాజకీయం కొరకు పాస్టర్స్ కు, అర్చకులకు జీతాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయమని మిమ్మల్ని ఎవరైనా అడిగారా... కరోనాకాలంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలను అందించకార్యక్రమం ఏదో తలపెట్టగలరని చాలా సంతోషపడ్డారు. మీరేమో ఈ కరోనా కాలంలో కూడా మీ నిర్ణయాలు అతిశయోక్తి గా ఉన్నాయి. ముఖ్యంగా ప్రజలారా మనము ఇంకా ఈ గవర్నమెంట్ నమ్ముకో వలసిన పనిలేదు ఎవరు జాగ్రత్త వారు తీసుకుంటూ మాస్కులు తప్పనిసరిగా, శానిటైజర్ వాడుతూ, మనిషికి మనిషికి దూరం ఆరడుగుల దూరము ఉండేటట్లు జాగ్రత్త తీసుకుని మన ప్రాణాలను మనమే కాపాడుకొనుట చాలా ముఖ్యమని అన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోండి : జనసేన నాయకులు డా.యుగంధర్ పొన్న



చిత్తూరు ( జనస్వరం ) : కార్వేటినగరం, మండలంలోని కృష్ణాపురం జలాశయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డా.యుగంధర్ పొన్న కోరారు. అంతర్ రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్ననిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఇసుక అక్రమ రవాణాను ఖండించాడు. కుశస్థలి నది కార్వేటినగరం, ఎన్ఆర్ పురం మండలం మధ్యలో ఉండడంతో రెండు మండలాల సంబంధించిన అధికారులను సందిగ్గంలో పెట్టి అర్ధరాత్రి వేళల్లో హిటాచి టిప్పర్ లారీ ట్రాక్టర్ లద్వారా యధేచ్ఛగా ఇసుకను అక్రమంగా రవాణా చేసి లక్షలాది రూపాయాలను దండుకోవడం ఇసుక మాఫీయాకి సులువుగా మారుతుంది. ఇసుక మాఫియా దందాకు స్థానిక నాయకులు కూడా సహకరిస్తున్నట్లు రహస్య సమాచారం. ఉప ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఇలా ఇసుక అక్రమ రవాణా జరగడం మరియు అధికార పార్టీకి చెందిన కొందరు చోటా నాయకులు సహకరించడం ఇదంతా ఉప ముఖ్యమంత్రికి తెలియకనే జరుగుతుందా అన్నఅనుమానం వ్యక్తమవుతుందన్నారు. స్టలంలో జనసేన నాయకులు ప్రజలు గృహాలు నిర్మించుకోవాలంటే ఇసుక దొరక్కుండా ఇలా మొత్తం ఇసుకను దోచేస్తుంటే సామాన్య ప్రజలు ఎలా ఇల్లు కట్టుకోవాలి అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నమన్వయకర్త శోభన్ బాబు నాయకులుధన, సాయి, చక్రి పాల్గొన్నారు.

## పేదలకు ఇల్లు కట్టించే విషయంలో మాట తప్పిన ప్రభుత్వం--- గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని జనసేన నాయకుల డిమాండ్



అవనిగడ్డ ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డలో కరకట్టక్రింద మామిడితోటలు ప్రక్కన నిరుపేదలకు సుమారు 800 ఇల్లాస్థలాలు ప్లాట్లు ఇచ్చినారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు అనేక సందర్భలలో నిరుపేదలుకు ఇచ్చిన ఇళ్లస్థలంలో ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తాం , కేవలం లబ్ది దారులు మామిడి తోరణాలు కట్టుకొని గృహప్రవేశం చేయవచ్చు అనీ చెప్పినారు. ముఖ్యంగా అవనిగడ్డలో కరకట్టక్రింద ఇచ్చిన ఇంటి స్థలాలు విషయంలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బంది పడతారు, వరదలు వస్తే ఇల్లు మునుగుతాయి ఇది సరి అయిన ప్రదేశం కాదు వేరొక చోట ఇవ్వండి అనీ ప్రతిపక్షాలు ప్రభుత్వంకు మోర పెట్టుకున్న అక్కడే స్థలాలు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అయితే హోసింగ్ DE భానుజీరావు గారు నిన్న ఇళ్ల ప్లాట్స్ వద్ద లబ్ది దారులుతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి లబ్ది దారుడు 90 వేలు రూపాయలు మీ దగ్గర అట్టిపెట్టుకొని మూడు సారులుగా అంటే పౌండిషన్ స్థాయిలో 30 వేలు, దర్వజ స్థాయిలో 30వేలు, స్లాబ్ స్థాయిలో 30 వేలు మీరే స్వయంగా ఖర్చు పెట్టుకోవాలి, తరువాత కేంద్ర ప్రభుత్వ నిధులు 1 లక్ష 80 వేలు ఇస్తారు కాబట్టి ప్రతి లబ్ది దారుడు 90 వేలు అత్తిపెట్టుకున్నవారికి ఇల్లు కట్టించి ఇస్తాం అనే మాట చాలా అచ్చర్యంగా ఉంది. గత ప్రభుత్వం కూడా ఇళ్లస్థలం ఇచ్చి 12 వేలు లబ్దిదారుడు చూచు కోవాలి అంటే 12 వేలు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగినాయి. అలాగే లబ్ది దారుడు ముందు ఖర్చు పెట్టినా గత ప్రభుత్వంలో బిల్లు ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం చెల్లించలేదు. మీ ప్రభుత్వం స్వయంగా ఇల్లు కట్టిస్తాం అనీ మాట ఇచ్చి ఇప్పుడు 90 వేలు చూచుకోండి ఇల్లు కడతాం అనే మాటలు చాలా బాధగా ఉన్నాయి. మాట ఇచ్చి ఈరోజు మాట తప్పటం ధర్మమా? రెక్క అడితేగాని డొక్కాడని నిరుపేదలు చాలా మంది ఉన్నారు, వీళ్ళలో చెంచులు, యానాదులు ఉన్నారు. కాబట్టి 90 వేలు ప్రతి లబ్ది దారుడు భరించాలి అంటే కష్టం. కాబట్టి నియోజకవర్గం ఎంఎల్ఏ గారు, అధికారులు ఒకసారి నిరుపేదల భవిష్యత్తు ఆలోచన చెయ్యండి.

1.1లక్ష 80 వేలుతో ముందుగా ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వండి. డబ్బులు ఉన్నవారు వాళ్ళ స్తోమత బట్టి మిగిలింది కట్టించుకుంటారు.

2. వరదలు వచ్చి నప్పుడు ఇల్లు మునిగిపోకుండా ఇప్పుడు ఉన్న మెరక కన్నా రెండు అడుగులు ఎత్తు పెంచండి. ఎందుకు అంటే ఇది మెట్టపోలం, నది గర్భంలో ఉంది కాబట్టి.

3. నీరుపేదలకు ఇచ్చిన లే అవుట్ చుట్టూ వరద నీరు వచ్చినా ఇబ్బంది లేకుండా చుట్టూ 7 అడుగులు ఎత్తు రక్షణ గోడ కట్టించండి.

4. ఇల్లు కట్టేముందు మట్టి నమూనా పరీక్ష చేయించండి. ఎందుకు అంటే ఇది మెట్ట పొలం కాబట్టి.

ఈ పై విషయాలు అన్నీ పరిశీలించి నిరుపేదలకు న్యాయం చెయ్యాలి అనీ జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము అని జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు గారు కోరారు.

## సమస్యపై పోరాడి విజయం సాధించిన విజయనగరం జనసేన నాయకులు, వీర మహిళలు




విజయనగరం ( జనస్వరం ) : విజయనగరం, 42వ డివిజన్ కామాక్షి నగర్ లో జన నివాసాల మధ్య సుప్రియ బార్ & రెస్టారెంట్ ను పెట్టడాన్ని ముందునుంచి జనసేన పార్టీ వ్యతిరికిస్తూ వస్తుంది. అలాగే ఎన్నోసార్లు ఉద్యమం కూడా చేసింది. అందులో భాగంగానే స్థానిక ప్రజల సంతకాలు సేకరించి.. జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీసు వారికి, జిల్లా మద్యపాన నియంత్రణ శాఖకు పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు అందుకున్న వెంటనే మధ్యవర్తిత్వం ద్వారా ఓసారి కూర్చొని మాట్లాడుకుందామని రాయ బా(బే)రాలు పంపినా.. బార్ ను తొలగించడంకోసం చేస్తున్న ఉద్యమాన్ని జనసేన ఆపలేదు. ఆ తరువాత జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీసు వారు ఈ కేసును వన్ టౌన్ పోలీసు వారికి అప్పగించారు. వన్ టౌన్ పోలీస్ వారు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ వారికి కూడా జనసేన నాయకుల, వీరమహిళల సంతకాలను పంపించడం జరిగింది. ఎట్టకేలకు కామక్షి నగర్ లో ఈ మధ్యనే బార్ ను తొలగించడం జరిగింది. దీనికి సహకరించిన స్థానిక ప్రజానీకానికి, మా జనసైనికులకు, వీరమహిళలకు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపక్షాన నిత్యం పోరాడతామని స్థానిక జనసేన నాయకులు త్యాడ రామకృష్ణ గారు హామీ ఇచ్చారు.

## కరోనా కట్టడిలో వైసీపీ ప్రభుత్వ విఫలం : జనసేన నాయకుడు లాయర్ జయరాం రెడ్డి



అనంతపురం ( జనస్వరం ) : సెకండ్ వేవ్‌ను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అనంత జిల్లా జనసేన నాయకులు లాయర్ జయరాం రెడ్డి గారు అన్నారు. కోవిడ్ బారిన పడి వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్తే కనీసం పడకలు కూడా సర్దుబాటు చేయలేని దుస్థితి అని అన్నారు. వైరస్ ముదిరి, ఊపిరి ఆడని పరిస్థితుల్లో ప్రాణాయువు అయిన ఆక్సిజన్‌ను కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం చూస్తోందని ఘాటైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అళ్ల నాని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రలో హెల్త్ ఎమర్జెన్సీ నెలకొని ఉంటే మీరు తీసుకుంటున్న యుద్ధప్రాతిపాదికన చర్యలేంటని ప్రశ్నించారు.

## ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం : జనసేన నాయకులు రామ శ్రీనివాసులు



రాజంపేట ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా ఫస్ట్ వేవ్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలకు ఈ సెకండ్ వేవ్ ఇంకా తీవ్రంగా దెబ్బ తీస్తోందని రాజాం పేట జనసేనపార్టీ రామశ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ దీనికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం ఒకరి మీద ఒకరు వేసుకుంటూ సామాన్య ప్రజలను దిక్కులేని చావులకు గురి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్సిజన్ ప్లాంట్ లు ఏర్పాటు చేయకుండా ఆ నిధులు పప్పూ బెల్లాలకు తరిలించిందని పిఎం కేర్ అధికారులు తెలుపుతున్నారు. అదే విధంగా కరోనా వ్యాక్సిన్ 25% వృధా చేశారు. ప్రజలకు ఉండే అపోహలు తొలగించడంలో పూర్తిగా విఫలం చెందడంతో చాలామంది వాక్సిన్ వేయించుకోలేదు ఇప్పుడు పోతే లేవు. తగినన్ని హాస్పిటల్స్ లేవు ఉన్నా బెడ్లు లేవు, ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు లేకుండా ప్రజలను ప్రభుత్వమే చంపేస్తుంది. మొండి పట్టుదలతో స్కూల్స్ పెట్టి ఉపాధ్యాయులు, పిల్లల మరణానికి కారణమయ్యారు. సినిమా టికెట్ల విషయంలో స్పందించిన దాంట్లో 1% కూడా ప్రభుత్వం స్పందించిన వేల ప్రాణాలు దక్కేవి. ఒక్క పక్క కరోనా తీవ్రంగా ఉంటే నిత్యావసర వస్తువులు విపరీతంగా పెంచి దళారీలను పెంచి పోషిస్తున్నారు. కరోనా పాజిటివ్ వస్తే హాస్పిటల్ బెడ్ కోసం ఎమ్మెల్యే, మంత్రుల రెకమండేషన్ తో ఇస్తున్నారు. ప్రైవేట్ హాస్పిటల్ కు పోతే ఫీజులు లక్షలు వసూలు చేస్తున్నారు. మధ్యతరగతి,పేదవారికి వైద్యం అందక చనిపోతున్నారు. కరోనా పేషంట్ లకు వాడే రెమిడెవిసర్ ఇంజక్షన్ బ్లాక్ మార్కెట్ లో లక్షల రూపాయలకు బహిరంగంగా విక్రయిస్తున్న అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఆఖరికి చనిపోయిన వ్యక్తి శవాన్ని తగలపెట్టడానికి చోటు లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కరుణ లేని కరోనా_ _ _ చలనం లేని ప్రభుత్వం : ఎమ్మిగనూరు ఇంచార్జ్ రేఖా గౌడ్



కర్నూలు ( జనస్వరం ) : కరుణ లేని కరోనా అమాయకుల ప్రాణాల్ని బలి తీసుకుంటునే వుందని రోజు రోజుకు కరోనా బాధితుల సంఖ్యతో పాటు మరణాలు పెరుగుతున్న ప్రభుత్వంలో మాత్రం చలనం లేదని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలోనే ఆక్సిజన్ అందక అనుమతులు లేని ఒకే ఆసుపత్రిలో మూడురోజుల క్రితం ఐదుగురు రోగులు చనిపోవడం దురదృష్టకరం అన్నారు. కర్నూలులో పోలీసులు వెళ్లి తనిఖీలు చేసేంతవరకు కూడా రోగులు చనిపోయిన విషయం బయటకు రాలేదంటే అనుమతులు లేని ఆసుపత్రుల దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని ఇలాంటి ఘోరాలు జరుగుతున్న ప్రభుత్వంలో మాత్రం చలనం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అరకొర సౌకర్యాల లేమి వలననే ప్రజలు అనుమతులు లేని ఆసుపత్రులకు వెళ్తున్నారని అన్నారు. ఆరోగ్య విపత్తు తలెత్తిన పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు అవసరమైన సౌకర్యాలు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ లేదని, వ్యక్తిగత ప్రచారాలకు రూ, కోట్లు ఖర్చు చేయడం నిలిపి ఆ నిధులను వైద్య ఆరోగ్య శాఖకు మళ్లించాలని డిమాండ్ చేశారు. కరోనా విపత్తులో ఆక్సిజన్ సరఫరాకు మందులను అందుబాటులో ఉంచేందుకు నిధులు ఎంత విడుదల చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనుమతులు లేని ఆసుపత్రుల్లో వైద్యం పేరుతో దందాలకు పాల్పడుతు లక్షలు లక్షలు దోచుకుంటున్న వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కఠినచర్యలు తీసుకోని నిలువు దోపిడీని నివారించాలని తెలిపారు. వైద్యం చేస్తే బ్రతికే రోగులు ఎందరో బెడ్స్ దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుర్రం కోటేశ్వరరావుకు రూ. 20,000 ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : కృష్ణా జిల్లా పెదాయాదర పంచాయతీలో గుర్రం కోటేశ్వర రావు అనే సోదరుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తనకు కిడ్నీ పాడైందని స్థానిక జనసేన నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. మచిలీపట్టణం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ గారు, మండల అధ్యక్షులు మరియు పెదాయాదర సర్పంచ్ గల్లా తిమోతి గారు, ముళ్ళపూడి సుబ్బారావు గారు మరియు ఇతర జనసైనికులు, హరిజనవాడ పెద్దలు చెవిరియ్య గారు , సాలి రామకృష్ణ గారు ఇతరులు సోదరులు స్పందించి వారికి రూ. 20,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. కరోనా కష్టకాలంలో పెద్దలు, ఇతర ఫౌండషన్స్ వారు ఈ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని, నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అడుసుమిల్లి నాంచారయ్య గారు, ముళ్ళపూడి నరేంద్ర గారు, ఖాకీమని రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మినీ లాక్ డౌన్ అమలు చేయాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్



ఎమ్మిగనూరు ( జనస్వరం ) : కర్నూలు జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసుల దృశ్య ముందు జాగ్రత్త చర్యగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మినీ లాక్ డౌన్ అమలు చేయాలని కోరారు ఈ సందర్భంగా జనసేన మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, వెంకటేష్ షబ్బీర్ రవి మాట్లాడుతూ రెండో దశ కరోనా చాలా తీవ్రంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో మినీ లాక్ డౌన్ తప్ప వేరే మార్గం లేదని కావున అధికారులు ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కరోనా మహమ్మారి కట్టడిలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందు మినీలాక్ డౌన్ అమలు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలెండర్లను అందుబాటులో ఉంచాలని కోరారు. సరైన బెడ్లు అందుబాటులో లేక కరోనా రోగులు మృతి చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం మేలుకోవాలని జనసేన నాయకులు కోరారు.

## సమస్యపై పోరాడి విజయం సాధించిన విజయనగరం జనసేన నాయకులు, వీరమహిళలు




విజయనగరం ( జనస్వరం ) : విజయనగరం, 42వ డివిజన్ కామాక్షి నగర్ లో జన నివాసాల మధ్య సుప్రియ బార్ & రెస్టారెంట్ ను పెట్టడాన్ని ముందునుంచి జనసేన పార్టీ వ్యతిరికిస్తూ వస్తుంది. అలాగే ఎన్నోసార్లు ఉద్యమం కూడా చేసింది. అందులో భాగంగానే స్థానిక ప్రజల సంతకాలు సేకరించి.. జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీసు వారికి, జిల్లా మద్యపాన నియంత్రణ శాఖకు పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు అందుకున్న వెంటనే మధ్యవర్తిత్వం ద్వారా ఓసారి కూర్చొని మాట్లాడుకుందామని రాయ బా(బే)రాలు పంపినా.. బార్ ను తొలగించడంకోసం చేస్తున్న ఉద్యమాన్ని జనసేన ఆపలేదు. (రాత్రి 12 దాటాక ఎన్నో సార్లు బార్ వద్ద గొడవలు జరిగినప్పుడు 100 కి ఫోన్ చేసిన రోజులున్నాయి.) ఆ తరువాత జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీసు వారు ఈ కేసును వన్ టౌన్ పోలీసు వారికి అప్పగించారు. వన్ టౌన్ పోలీస్ వారు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్వారికి కూడా జనసేన నాయకుల, వీరమహిళల సంతకాలను పంపించడం జరిగింది. ఎట్టకేలకు కామక్షి నగర్ లో ఈ మధ్యనే బార్ ను తొలగించడం జరిగింది. దీనికి సహకరించిన స్థానిక ప్రజానీకానికి, మా జనసైనికులకు, ఝాన్సీ వీరమహిళలకు, ముఖ్యంగా పోలీసు శాఖ వారికి మరియు ప్రజలకు తెలియజేసిన ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు జనసేన నాయకులు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో ప్రజలపక్షాన నిత్యం పోరాడతామని స్థానిక జనసేన నాయకులు త్యాడ రామకృష్ణ గారు హామీ ఇచ్చారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లు పంపిణీ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఎన్ఆర్ఐ అనిశెట్టి స్వామిగారు సహకారంతో రామచంద్రపురం నియోజక వర్గంలో సుమారు 250 పేద ముస్లిం సోదరులందరికీ జనసేన పార్టీ రంజాన్ తోఫా కిట్లు అందజేసిన మైనార్టీ నాయకులు సయ్యద్ ఫజల్ గారు. ఆయన మాట్లాడుతూ ఈ కరోనా సమయంలో జనసేవ కార్యక్రమం ద్వారా ముస్లిం సోదరులకు తోఫా అందించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl